మద్దతు ధర చెల్లించకుంటే చర్యలు : సబ్ కలెక్టర్

రైతులతో మాట్లాడుతున్న సబ్‌కలెక్టర్ నారాయణ్ అమిత్

మిర్యాలగూడ రూరల్, నవంబర్13 : రైస్‌మిల్లులకు రైతులు తీసుకొచ్చిన ధాన్యానికి మద్దతు ధరను చెల్లించాలని సబ్‌కలెక్టర్ నారాయణ్‌అమిత్ మిల్లర్లను ఆదేశించారు. మండలంలోని తుంగపహడ్ గ్రామం శివారులో ఉన్న శివ రైస్ మిల్లును బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతులతో మాట్లాడి మద్దతు ధర ఇస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించారు. ఎట్టి పరిస్థితిలో మద్దతు ధర క్వింటాకు రూ.2,320 కన్న తక్కువ చెల్లించవద్దని, అలా చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట తాసీల్దార్ హరిబాబు, డీటీ కల్పన, రూరల్ ఎస్ఐ పిల్లి లోకేశ్ ఉన్నారు.

రైతుల ధాన్యానికి మద్దతు ధర అందించాలి

- ఎమ్మెల్సీ కోటిరెడ్డి, ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి

నిడమనూరు : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి, ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి

నిడమనూరు, నవంబర్ 13 : రైతులు పండించిన ధాన్యాన్ని పూర్తి స్థాయిలో, మద్దతు ధరకు కొనుగోలు చేయాలని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మండల పరిధిలోని రాజన్నగూడెంలో వెనిగండ్ల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు బుధవారం ప్రారంభించారు. ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి మాట్లాడుతూ రైతులకు అసౌకర్యం కలుగకుండా ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. మిల్లర్ల కారణంగా పలు చోట్ల మద్దతు ధర రాక నష్టపోతున్న రైతులకు న్యాయం చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని చివరి గింజ వరకూ కొనుగోలు చేసి అండగా నిలువాలని సూచించారు. అనంతరం అనారోగ్యంతో చికిత్స పొందుతున్న గ్రామ కాంగ్రెస్ నాయకుడు ఎదుళ్ల నర్సిరెడ్డిని ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ పరామర్శించారు.

గ్రామంలో జరుగుతున్న సమగ్ర సర్వేను ఎమ్మెల్యే పరిశీలించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం, తాసీల్దార్ జంగాల కృష్ణయ్య, హాలియా సీఐ. జనార్దన్‌గౌడ్, వెనిగండ్ల పీఏసీఎస్ చైర్మన్ కేవీ రామారావు, సహకార శాఖ సహాయ రిజిస్ట్రార్ మురళి, ఏఓ ముని కృష్ణయ్య పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

త్రిపురారం : మండల కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ జయరాంనాయక్, నిడమనూరు మార్కెట్ వైస్ చైర్మన్ బుసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, తాసీల్దార్ గాజుల ప్రమీల, ఎంపీడీఓ విజయకుమారి పాల్గొన్నారు.

23న నల్లగొండలో మాలల ఆత్మీయ సమ్మేళనం

పోస్టర్ ఆవిష్కరిస్తున్న సంఘం నాయకులు

నీలగిరి, నవంబర్13: మాలలపై జరుగుతున్న అసత్య ప్రచారాన్ని తిప్పికొట్టడం, ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా రాజ్యాంగపరమైన హక్కులను కాపాడుకునేందుకు ఈ నెల 23న నిర్వహించనున్న మాలల ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని మాల మహానాడు రాష్ట్ర చైర్మన్ గండమల్ల చెన్నయ్య పిలుపునిచ్చారు. బుధవారం సంఘం కార్యాలయంలో సమ్మేళనం పోస్టర్‌ను మాలమహానాడు రాష్ట్ర కోచైర్మన్ తాళ్లపల్లి రవి, జిల్లా చైర్మన్ లకుమాల మధుబాబుతో కలిసి ఆవిష్కరించారు. జిల్లా కేంద్రంలోని జూలకంటి ఇంద్రారెడ్డి ఫంక్షన్‌హాల్లో సమ్మేళనం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు మేక వెంకన్న, బురుగు వెంకటేశ్వర్లు, చింతపల్లి బాలకృష్ణ, అద్దంకి రవీందర్, బీఆర్ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ అవుట రవీందర్, యాదగిరి, స్వర్ణలత, నరేశ్ పాల్గొన్నారు.

ఆగిఉన్న ఆర్టీసీ బస్సును ఢీకొన్న మరో బస్సు

కేతేపల్లి, నవంబర్ 13 : మండల కేంద్రంలో 65వ జాతీయ రహదారిపై బుధవారం తెల్లవారు జామున రోడ్డు పక్కన ఆగి ఉన్న ఏపీఎస్ ఆర్టీసీ బస్సును అదే రాష్ట్రానికి చెందిన మరో బస్సు వెనుక నుంచి ఢీకొట్టింది. దాంతో డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏపీలోని తిరువూరు డిపోకు చెందిన సూపర్ లగ్జరీ ఆర్టీసీ బస్సు పలువురు ప్రయాణికులతో హైదరాబాద్‌కు వెళ్తూ కేతేపల్లి వద్ద సాంకేతిక లోపం ఏర్పడింది. దాంతో డ్రైవర్ బస్సును రోడ్డు పక్కకు ఆపి ప్రయాణికులను కిందికి దింపుతున్నాడు. ఇదే సమయంలో వెనుక నుంచి వచ్చిన విజయవాడ డిపోకు చెందిన మరో సూపర్ లగ్జరీ ఆర్టీసీ బస్సు ఆగి ఉన్న బస్సును వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రెండో బస్సు డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ముగ్గురు ప్రయాణికులకు స్వల్ప గాయయాలయ్యాయి. పోలీసులు ప్రమాదానికి గురైన బస్సులను పక్కకు తీసి ట్రాఫిక్ క్లియర్ చేసారు. ప్రయాణికులను వేరే బస్సుల్లో ఎక్కించి పంపించారు. గాయపడిన బస్సు డ్రైవర్‌ను, ప్రయాణికులను చికిత్స నిమిత్తం నకిరేకల్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

సీపీఎం చిట్యాల మండల కార్యదర్శిగా శంకరయ్య

చిట్యాల, నవంబర్ 13 : సీపీఎం చిట్యాల మండల కార్యదర్శిగా వెంకటాపురం గ్రామానికి చెందిన అవిశెట్టి శంకరయ్యను ఎన్నుకున్నట్లు పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేశ్ తెలిపారు. మండలంలోని గుండ్రాంపల్లిలో మంగళవారం జరిగిన పార్టీ మండల మహాసభలో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సహాయ కార్యదర్శిగా లింగస్వామి, 22 మందిని మండల కమిటీ సభ్యులుగా, ఇద్దరిని ఆహ్వానితులుగా ఎంపిక చేసినట్లు ఆయన వివరించారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్ అయిన **శ్రీ బొబ్బలి వెంకట్ రెడ్డి**, తండ్రి : బుచ్చిరెడ్డి, వయస్సు : 44 సం॥లు, నివాసం : ఇ.నెం. 5-9, దీపకుంట, కాంచనపల్లి గ్రామం, నల్గొండ మండలం, నల్గొండ జిల్లా గారికి నల్గొండ జిల్లా, నల్గొండ మండలం, గుండ్లపల్లి గ్రామం యందు, సర్వే నెం. 268/అ/1లో ఎ.5-00 గుంటలు వ్యవసాయ భూమి కలదు. ఇట్టి వ్యవసాయ భూమిని రిజిస్టర్డ్ దాన సెటిల్మెంట్ దస్తావేజు నెం. 671/2015, ది. 21-01-2015, సబ్ రిజిస్ట్రార్, నల్గొండ గారి సమక్షంలో శ్రీమతి బొబ్బలి లక్ష్మమ్మ, భర్త : బుచ్చి రెడ్డి గారి వద్ద నుంచి బహుమానం ద్వారా పొందియున్నారు.

నా క్లయింట్ అయిన **శ్రీ బొబ్బలి వెంకట్ రెడ్డి**, తండ్రి : బుచ్చి రెడ్డి గారు నల్గొండ జిల్లా కేంద్ర సహకార సంఘం బ్యాంకు, రామగిరి శాఖ, నల్గొండ యందు ఋణము పొందుటకు ఆర్టీ పెట్టి ఉన్నారు. ఇట్టి విషయంపై ఎవరికైనను ఎటువంటి అభ్యంతరములు ఉన్న యెడల ఈ క్రింద తెలిపిన చిరునామాలో పది (10) రోజుల లోపల తగిన సాక్ష్యాదారాలతోతెలుపగలరు. ఇట్టి భూమి యొక్క హద్దులు : ఉత్తరం : వాగు, దక్షిణం : గుండ్లపల్లి నుంచి కే.కొండారం వెళ్లే రోడ్, తూర్పు : సుది నర్సిరెడ్డి మరియు వెంకట్ రెడ్డి గార్ల వ్యవసాయ భూమి, పడమర : బొబ్బలి లింగా రెడ్డి గారి వ్యవసాయ భూమి.

ఇట్లు
కుంభం చెన్నకేశవ రెడ్డి, అడ్వకేట్
H.No. 6-1-201/1, Near S.P.R.School,
Boyawada, Nalgonda.
Cell : 9959340573.

మున్సిపాలిటీలో వసతులపై ప్రణాళిక సిద్ధం చేయాలి

- మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

మాట్లాడుతున్న మంత్రి వెంకట్‌రెడ్డి, పక్కన కలెక్టర్, ఎమ్మెల్యేలు

నల్లగొండ, నవంబర్ 13: నల్లగొండ మున్సిపాలిటీలో మౌళిక వసతులు కల్పించేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో ధాన్యం కొనుగోళ్లు, ఇతర సమస్యలపై ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. మున్సిపాలిటీలోని ఇతర ప్రాంతంలో డంపింగ్ యార్డ్ కోసం స్థలం చూడాలని, స్లాటర్ హౌజ్ నిర్మాణానికి ప్రణాళిక రూపొందించాలని, పట్టణం చుట్టూ మినీ డంపింగ్ యార్డులు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుత కలెక్టరేట్‌లో నూతన బ్లాక్ నిర్మించేందుకు ఇప్పటికే రూ.30 కోట్లు మంజూరు చేసినందును టెండర్లు పిలిచి పనులు మొదలు పెట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణంలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని, వచ్చే వేసవిని దృష్టిలో పెట్టుకొని నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అమృత్‌లో భాగంగా కొత్తగా పది ట్యాంకులు నిర్మించి స్టోరేజీ కెపాసిటీ పెంచి తాగునీటి సమస్య లేకుండా చూడాలని సూచించారు.

వారంలో ధాన్యం కొనుగోళ్లు పూర్తి

రైతులకు ఇబ్బంది లేకుండా మరో వారం రోజుల్లో ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. మిల్లర్లకు పది శాతం మాత్రమే బ్యాంకు గ్యారంటీ అడుగుతున్నట్లు పేర్కొన్నారు. దాంతో పాటు మిల్లింగ్ చార్జీలు పెంచినట్లు చెప్పారు. కొన్న ధాన్యాన్ని వెంటనే ఎంట్రీ చేయాలని, ధాన్యం అమ్మిన రైతులకు డబ్బులు ఎప్పటికప్పుడే చెల్లించాలన్నారు. సమావేశంలో ఎమ్మెల్యేలు బత్తుల లక్ష్మారెడ్డి, కుందూరు జయవీర్‌రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్‌చంద్ర పవార్, అదనపు కలెక్టర్ శ్రీనివాస్, డీఎస్ఓ వెంకటేశ్వర్లు, డీఏఓ శ్రవణ్, రైస్‌మిల్లర్స్ అధ్యక్షుడు శ్రీనివాస్, డీసీఓ పత్యా నాయక్, మార్కెటింగ్ ఏడీ ఛాయాదేవి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేశ్, ఆర్డీఓ అశోక్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ముసాబ్ అహ్మద్ పాల్గొన్నారు.

టోల్‌ప్లాజా వద్ద ట్రాక్టర్ ట్రాలీ పల్టీ

ట్రాక్టర్ ట్రాలీని ఎత్తుతున్న ఎమ్మెల్యే వీరేశం, స్థానికులు

కేతేపల్లి, నవంబర్ 13 : మండలంలోని కొర్లపహాడ్ గ్రామ శివారులో 65వ నంబర్ జాతీయ రహదారిపై గల టోల్ ప్లాజా సమీపంలో గడ్డిలోడుతో వెళ్తున్న ట్రాక్టర్‌ను లారీ ఢీకొట్టింది. దాంతో ట్రాక్టర్ ట్రాలీ రోడ్డు పక్కకు పల్టీ కొట్టింది. ఈ సమయంలో నకిరేకల్ వెళ్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం పరిస్థితిని గమనించి తన వాహనాన్ని నిలిపారు. పల్టీ కొట్టిన ట్రాలీని స్థానికుల సాయంతో పైకి లేపారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

చిట్యాల, నవంబర్ 13 : మండలంలోని వట్టిమర్తి శివారులో గల శ్రీజ రైస్‌మిల్లు యజమాని రమావత్ శ్యామ్ వద్ద 100 బస్తాల పీడీఎస్ బియ్యాన్ని కొనుగోలు చేసి మిల్లులో నిల్వ ఉంచాడు. రూ. 25 కిలో చొప్పున కొనుగోలు చేసిన బియ్యాన్ని మార్కెట్‌లో రూ.30కు కిలో చొప్పున విక్రయిస్తున్నాడు. పౌర సరఫరాల శాఖ డిప్యూటీ తాసీల్దార్ దీపక్ మిల్లుపై రైడింగ్ చేసి బియ్యాన్ని గుర్తించారు. డీటీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ధర్మ తెలిపారు.

అమరవీరుల స్ఫూర్తితో పోరాడాలి : సీపీఎం

త్రిపురారం, నవంబర్ 13: ప్రజల కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం, కూన్‌రెడ్డి నాగిరెడ్డి, సీహెచ్.లక్ష్మీ నారాయణ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన పార్టీ మండల మహాసభలో వారు పాల్గొని మాట్లాడారు. డిసెంబర్ 2,3,4 తేదీల్లో మిర్యాలగూడలో జరిగే పార్టీ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. కొప్పు వెంకన్న అధ్యక్షతన జరిగిన సభలో నాయకులు కొండేటి శ్రీను, దైద శ్రీను, దుబ్బ రామచంద్రయ్య, కందుకూరి కోటేశ్, కొప్పు వెంకన్న, చందనబోయిన రామచంద్రు, గోగుల ఇద్దయ్య పాల్గొన్నారు.

దొంగతనం కేసులో ఇద్దరి అరెస్ట్

పెద్దఅడిశర్లపల్లి, నవంబర్ 13 : మండలంలో రెండు సంవత్సరాలుగా పలు దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను గుడిపల్లి పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దేవరకొండ డీఎస్పీ గిరిబాబు వివరాలు వెల్లడించారు. అంగడిపేటకు చెందిన తంగిల్లా గంగాధర్‌చారి, త్రిపురారం మండలం సత్యనారాయణపురానికి చెందిన మోటమారి ఆంజనేయులు గతేడాది పీఏపల్లికి చెందిన వంగాల లక్ష్మారెడ్డి ఇంట్లో మూడున్నర తులాల బంగారం, అంగడిపేటకు చెందిన రాజు ఇంట్లో రూ.45 వేల నగదు, చెన్నంనేనిపల్లి ఎల్రక్ట్రికల్ షాపులో రూ.25 వేల సామగ్రి చోరీ చేశారు. ఆయా కేసులను దర్యాప్తు చేసిన కొండమల్లేపల్లి సీఐ ధనుంజయ్, గుడిపల్లి ఎస్ఐ నర్సింహులు నిందితులను పట్టుకున్నట్లు తెలిపారు. వీరి నుంచి రూ.3.70 వేల నగదు, మూడున్నర తులాల బంగారం, కారు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. దొంగలను పట్టుకున్న సీఐ, ఎస్ఐతో పాటు పోలీసు సిబ్బందిని స్పీ అభినందించిన్నట్లు డీఎస్పీ తెలిపారు.

రైతులకు రూ.500 బోనస్ చెల్లించాలి : రాములుగౌడ్

మాట్లాడుతున్న పీఏసీఎస్ చైర్మన్ రాములుగౌడ్

మాడ్గులపల్లి, నవంబర్ 13: రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా రైతులకు రూ.500 బోనస్ చెల్లించాలని పీఏసీఎస్ చైర్మన్ జెర్రిపోతుల రాములుగౌడ్ కోరారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ధాన్యాన్ని కొనుగోలు చేసిందన్నారు. కానీ ప్రస్తుతం ధాన్యం కొనుగోళ్ల విషయంతో జాప్యం జరుగుతుందని, దానిని నివారించాలన్నారు. సమావేశంలో మండల మాజీ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు మారుతి వెంకట్ రెడ్డి, నాయకులు రామకృష్ణ పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన మెనూ చార్జీలు పెంచాలి : ఎస్ఎఫ్ఐ

డీటీకి వినతిపత్రం అందిస్తున్న సంఘం నాయకులు

తిరుమలగిరి(సాగర్)/ హాలియా, నవంబర్ 13: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం మెనూ చార్జీలను ప్రభుత్వం పెంచాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు నల్లబెల్లి జగదీశ్ డిమాండ్ చేశారు. బుధవారం తిరుమలగిరి సాగర్‌లో తాసీల్దార్, ఎంఈఓ కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికి కేవలం రూ.10లోపు మాత్రమే అందించడం సిగ్గుచేటన్నారు. అనంతరం అధికారులకు వినతిపత్రాలు అందించారు. కార్యక్రమంలో రంగా, శివ, నవీన్, నాగు, కార్తీక్, పవన్ పాల్గొన్నారు.

సారా తయారు చేస్తే చర్యలు : ఎక్సైజ్ ఎస్ఐ

చందంపేట(దేవరకొండ), నవంబర్ 13 : సారా తయారు చేసినా, విక్రయించినా చర్యలు తప్పవని ఎక్సైజ్ ఎస్ఐ శ్రీనివాస్ హెచ్చరించారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ చందంపేట, నేరేడుగొమ్ము మండలాల్లోని పలు గ్రామాల్లో నాటు సారా తయారు చేస్తున్నట్లు తమకు సమాచారం ఉందన్నారు. సారా తయారీకి బెల్లం, పటిక తరలించినా చర్యలు ఉంటాయన్నారు.

గ్రూప్-3 ఇన్విజిలేటర్లకు శిక్షణ

మిర్యాలగూడ, నవంబర్ 13: ఈ నెల 17, 18 తేదీల్లో జరుగనున్న గ్రూప్-3 పరీక్షల విధులు నిర్వహించే ఇన్విజిలేటర్లకు బుధవారం స్థానిక కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శిక్షణ ఇచ్చారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల నుంచి బయోమెట్రిక్ తీసుకునే విధానంపై తాసీల్దార్ హరిబాబు, ఆర్‌సీఓ వెంకటరమణ, టీజీపీఎస్‌సీ అధికారులు అవగాహన కల్పించారు.

శివాలయంలో మహాన్నదానం

త్రిపురారం, నవంబర్ 13: క్షీరాబ్ది ద్వాదశి సందర్భంగా మండల కేంద్రంలోని శివాలయంలో బుధవారం మహాన్నదానం నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పూజలు నిర్వహించారు. అనంతరం ఎల్లయ్యస్వామి ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, ముడిమల్ల బుచ్చిరెడ్డి, మాజీ ఎంపీపీ గౌరవ సలహాదారు అనుముల శ్రీనివాస్ రెడ్డి, రాంబాబు, సుధాకర్‌రెడ్డి, బైరం కృష్ణ పాల్గొన్నారు.

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

వేలం కోసం బహిరంగ ప్రకటన -తాకట్టు బంగారు ఆభరణాల ఆస్తుల ఇ-వేలం కోసం బహిరంగ ప్రకటన

దిగువ ఖాతాలలో తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలాన్ని దిగువ తెలిపిన బ్రాంచ్ వద్ద యాక్సిస్ బ్యాంక్ నిర్వహించుటకు ప్రతిపాదించిందని నిర్దేశిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.
దిగువ తెలిపిన రుణగ్రహీతలు సెక్యూరిటి నిమిత్తం బ్యాంక్ పేరున బంగారు ఆభరణాలు (బంగారు రుణ సౌకర్యం) తాకట్టుపై యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ నుండి రుణ సదుపాయాలను వినియోగించుకున్నారు. వినియోగించుకున్న బంగారు రుణ సౌకర్యం నిమిత్తం తమ బకాయి మొత్తాలను చెల్లించాల్సిందిగా రుణగ్రహీతలు/హామీదార్లను కోరుతూ రుణగ్రహీతలకు /హామీదార్లకు డిమాండ్ నోటీసులు జారీ చేశారు. అయితే రుణగ్రహీతలు/ హామీదార్లు బకాయి రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, తాకట్టు ఇన్వోక్ చేయుట బ్యాంక్‌కు తప్పనిసరి అయింది మరియు ఆస్తి షెడ్యూల్‌లో మరింతగా వివరించిన తాకట్టు బంగారు ఆభరణాలను '' ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే మరియు రికార్డ్స్ పద్ధతి లేని విధంగా'' తేది: **25 నవంబర్ 2024న మ. 12.30 గం. నుండి మ. 3.30 గం.** మధ్య (ఇ-వేలం సమయం) ఇ-వేలం అమ్మకం నిర్వహించుటకు ప్రతిపాదించబడినది.
రుణగ్రహీతలు & బకాయి మొత్తం వివరాలు:

క్ర.సం.	బ్రాంచ్ పేరు	రుణ A/c నం.	వినియోగదారు పేరు	బకాయి మొత్తం	డిమాండ్ నోటీస్ తేది	స్టూల బరువు	నికర బరువు
1	నకిరేకల్ TG	xxxxxxxxxxxxxx3460	వంగల సంతోష్ కుమార్	118943	04 ఆగస్టు 24	23.1	21.1
2	నకిరేకల్ TG	xxxxxxxxxxxxxx7409	పరికుప్పల శివశంకర్ కుమార్	115124.2	24 సెప్టెంబర్ 24	22	20.7
3	మిర్యాలగూడ	xxxxxxxxxxxxxx9428	కిశోర్ రెడ్డి కలాం	281688	25 అక్టోబర్ 24	75.7	62.9
4	సూర్యపేట్	xxxxxxxxxxxxxx6380	రాజారికం నగేష్	94903	25 అక్టోబర్ 24	22.1	19
5	మిర్యాలగూడ	xxxxxxxxxxxxx9160	భుక్యా దిన్య	122284	25 అక్టోబర్ 24	25.3	23.5
6	నకిరేకల్ TG	xxxxxxxxxxxxx0746	వేముల గోపి	57069	16 జూన్ 23	12.1	12.05
7	నకిరేకల్ TG	xxxxxxxxxxxxx5722	కట్ల అపర్ణ	164622	16 జనవరి 24	30	28.6
8	భువనగిరి TG	XXXXXXXXXXXX4008	చింతుల శ్రావణి	79293	25 అక్టోబర్ 24	15.3	13.5
9	భువనగిరి TG	XXXXXXXXXXXX0035	మరబోయిన గోపిచంద్	70721	30 జూలై 24	17.8	15.9

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా ఖాతాను తొలగించుటకు/ వేలం తేదీని మార్చుటకు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్‌కు అధికారిటీ కలదు. వేలం ఆన్‌లైన్‌లో **https://gold.samil.in** (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)లో **మ. 12.30 గం. నుండి మ.3.30 గం.** మధ్య(సమయం) నిర్వహించబడును. సవివరమైన నియమ నిబంధనల కొరకు వెబ్‌సైట్ **https://gold.samil.in** (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)కు లాగిన్ కావలెను.

అధీకృత అధికారి,యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్


అంజన్‌రావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎమ్మెల్యేలు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, చిరుమర్తి లింగయ్య, రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతీరెడ్డి

అంజన్‌రావు కుటుంబానికి హరీశ్‌రావు పరామర్శ

మర్రిగూడ, నవంబర్ 13 : మండలకేంద్రానికి చెందిన బీఆర్ఎస్ యువజన నాయకుడు దేశ్‌ముఖ్‌రావు తండ్రి అంజన్‌రావు ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు బుధవారం మండల కేంద్రంలోని వారి ఇంటికి వెళ్లి అంజన్‌రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రముఖ నాటు వైద్యుడు పొనుగోటి అంజన్‌రావు మృతి బాధాకరమని, ఆయన తన వైద్యంతో మంచి పేరు సంపాదించుకున్నారని చెప్పారు. అనంతరం అంజన్‌రావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యేలు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, చిరుమర్తి లింగయ్య, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతీరెడ్డి, బాలల హక్కుల కమిషన్ సభ్యుడు పొనుగోటి అంజన్‌రావు, మాల్ మార్కెట్ మాజీ చైర్మన్ దంటు జగదీశ్, మాజీ ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి, రైతుబంధు సమితి మాజీ కన్వీనర్ బచ్చు రామకృష్ణ, సహకార సంఘాల చైర్మన్లు బాలం నర్సింహ, పందుల యాదయ్య, మాజీ సర్పంచులు నల్ల యాదయ్య, చెర్కు లింగంగౌడ్, మాజీ ఎంపీటీసీ ఊరిపక్క నగేశ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తోటకూరి శంకర్ యాదవ్, నాయకులు రాపోలు యాదగిరి, కొల్కులపల్లి యాదయ్య, సంతోశ్ యాదవ్, వట్టికోటి శేఖర్ ఉన్నారు.

ప్రజలకు ఉత్తమ వైద్యసేవలు అందించాలి

- డీఎంహెచ్‌ఓ పుట్ల శ్రీనివాస్

మాట్లాడుతున్న డీఎంహెచ్‌ఓ శ్రీనివాస్

నార్కట్‌పల్లి, నవంబర్13 : పీహెచ్‌సీలకు వచ్చే ప్రజలకు ఉత్తమ వైద్యసేవలు అందించాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ సూచించారు. బుధవారం మండలంలోని మాధవఎడవల్లి గ్రామంలోని ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఆయన సందర్శించారు. మందుల నిల్వలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని, అసంక్రమిత వ్యాధులపట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. ఆయన వెంట జిల్లా శిక్షణ అధికారి కృష్ణకుమారి, వైద్యులు శ్రీహరి ఆదిత్య, శ్రీరాములు, లావణ్య ఉన్నారు.

దివ్యాంగులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

- దివ్యాంగుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకన్న యాదవ్

మాట్లాడుతున్న వెంకన్న యాదవ్

కట్టంగూర్, నవంబర్ 13 : అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల పింఛన్‌ను రూ.4,016 నుంచి రూ.6,016కు పెంచాలని దివ్యాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొత్త వెంకన్న యాదవ్ డిమాండ్ చేశారు. బుధవారం కట్టంగూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 11 నెలలు అవుతున్నా పింఛన్ పెంచడంలో నిర్లక్ష